# పెంపుటిల్లు

లక్ష్మీ రంగరాజన్




బామ్మచనిపోయి, ఆవిడ కర్మకాండలన్నీ భక్తి శ్రద్ధలతో ముగిశాయి. అయినా బామ్మ జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉన్నాయి. జీవితంలో అనుభవించాల్సిన వయసులో కష్టాల్నే అనుభవించిందని నాన్న పదే పదే చెప్పేవారు. నిజంగా బామ్మలాంటి మనిషిని చూడడం చాలా అపురూపం. ఎంతమంచి బామ్మ. శ్రేయ మనసు విలపించసాగింది. బామ్మగదిలోకి వెళ్లింది. బామ్మకి ప్రియాతి ప్రియమయిన పచ్చరంగు ట్రంకుపెట్టె. ఆ పెట్టెలో తన ప్రాణం ఉందనేది బామ్మ. తెరిచిచూస్తే అందులో రెండు పట్టుచీరలు, బామ్మ తాతయ్యల ఫొటో, నాన్నగారి బామ్మ ఫొటో. చీరమడతల్లో ఓ డైరీ. తీసి చూసింది. బామ్మ వ్రాసుకున్న డైరీ. చేతివ్రాత ఎంత అందంగా ఉందో, పెట్టె మూసేసి, డైరీ తీసుకుని, తన గదిలోకి వెళ్లి మంచంమీద పడుకుని చదవసాగింది శ్రేయ.

* * *

నాకు పెళ్లయిన కొత్త. అత్తగారంటే భయంగా ఉండేది. కాని ఆవిడలాంటి మంచి మనిషిని చూడలేము. ఆమె కరుణామయి, స్నేహమయి, త్యాగశీలి. అమ్మలా ఆదరించి, స్నేహితురాలిగా మనసు పంచు కుని, అత్తలా సలహాలిచ్చిన పుణ్యాత్మురాలు. తనని కడుపులో పెట్టుకుని కాపాడిందనే చెప్పాలి. వ్యసన పరుడయిన తనకొడుకు పెళ్లయితే మారతాడని పెళ్లిచేసింది. అది తన వాళ్లకు కొంతతెలిసినా తనకు చెప్పలేదెవ్వరు. ఆ రోజుల్లో అంతేమరి. కూతురికి పెళ్లయితే చాలనుకునేవారు తల్లి దండ్రులు. ఏం చేయగలము. పెళ్ళయ్యాక తెలిసినా ఏం చేయగలను. మౌనంగా అన్నిటినీ సహిస్తూ ఉండేదాన్ని. ఓ రోజు అత్తగారు తనతో మనస్సు విప్పి మాట్లాడి, తన ఒడిలో తలపెట్టుకుని చెప్పింది యింకా జ్ఞాపకం ఉంది. "భాగ్యం నీకు ద్రోహం చేసాను. పెళ్లయితే మారతా డని, అందరూ సలహాలివ్వగా పెళ్లిచేసాను. వాడు మారేలా లేడు. నేను ఉన్నాను నీకు. నేను పూజించే ఆ దేవుడు

సహకరించక మానదు. మనకూ మంచిరోజులు రాకపోవు. నన్ను క్షమించగలవా భాగ్యం అని చిన్న పిల్లలా ఏడ్చినప్పుడు తను నోరెత్తలేకపోయింది. ఆవిడని గుండెకి హత్తుకొని, 'అత్తయ్యా! మీరేమీ బాధపడకండి. అన్నిటికి ఆ భగవంతుడున్నాడు' అని సమాధానపరిచినా, నా మనసులో ఓ మూల తనెంత దురదృష్టవంతురాలు! అని విలపించసాగింది.


ఆయనకు నిలకడగా ఉద్యోగం లేదు. సంపాదనకు దారిలేదు. అత్తయ్య యింటింటికి వెళ్లి వంటలు చేసిపెట్టడం, పండుగలకి, శుభకార్యాలకి, పిండి వంటలు చేసిపెట్టడం మొదలు పెట్టగానే, తను ఆమెకు సహకరించింది. తన దగ్గరున్న కొద్ది పాటి బంగారంలో కొంత అమ్మి యింటి పట్టునే పిండివంటలు, వడియాలు చేసివ్వడం, అమ్మడం మొదలు పెట్టాము. ప్రారంభించిన వేళ మంచిదేమో, ఆర్థిక పరిస్థితికాస్త మెరుగుపడసాగింది. ఆయన ప్రవర్తనలో మార్పులేదు సరి కదా, యింకా విపరీతం అయ్యింది. డబ్బివ్వకపోతే కొట్టడం మొదలుపెట్టారు. పాపం అత్తయ్య అడ్డుపడి దెబ్బలు తినేది. తనకు జాలి వేసేది. తనకంటే తప్పదు. పాపం, ఆ పెద్దావిడ తనతో పాటు కష్టపడుతోంది. ఆవిడ చిన్నతనంలోనే భర్త పోయాడు. ఒక్కగానొక్క కొడుకుని కంటికి రెప్పలా పెంచింది. ఏం లాభం, తల్లి విలువ తెలియని మూర్ఖుడు. ఒళ్లు మండిపోయేది తనకి, యికలాభం లేదని నెలకింత యిచ్చేలా నేనే ఏర్పాటు చేసాను. అత్త గార్కి అంతగా యిష్టం లేదు. పాపం ఆవిడ దెబ్బలు తినడం సహించలేకపోయాను నేను, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఓసారి ఆ ఊర్లోకి ఓ స్వాములవారు వచ్చారు. పాపం పిచ్చి అత్తయ్య కొడుకు కోసం ఆయన దగ్గరకెళ్లి, తాయెత్తు యిమ్మని అడిగి తీసుకు వచ్చింది. తాగుడు మత్తులో ఉన్న ఆయనకి తెలియకుండా మొలతాడులో కట్టేసింది. అత్తయ్యని చూస్తే జాలి వేసింది. ఆవిడ నమ్మకం ఆవిడదని ఊరుకున్నాను. తాయెత్తు మహిమో, దైవ బలమో మంచిరోజులు వచ్చే సూచనలో ఏమో, కాలగమనంలో మార్పు రాసాగింది. ఆయనలో మార్పు కనపడసాగింది. చెడ్డఅలవాట్లని ఒకేసారి మానడం కష్టమేమరి. కొంచెం కొంచెం మారసాగారు. యింటిపట్టున ఉండటం మొదలుపెట్టారు. ఆ సమయంలోనే ఈ పెంకుటిల్లు అమ్మకానికి వచ్చింది.

ఈ యింట్లో ఉన్న వాళ్లు కష్టాలు పడుతున్నారని, తక్కువ ధరకి అమ్మకానికి రాగానే అత్తయ్య కొందామన్నారు. నా మనసు శంకించినా, పైకి ఏమనలేకపోయాను. అత్తయ్య తన పలుకుబడితో కాస్త అప్పుచేసి ఈ యింటిని కొని తన పేరుమీద రిజిస్టర్ చేసింది. "అత్తయ్యా మీరుండగా నాపేరు మీద" అని అడిగితే, "భాగ్యం, నా పాపానికి పరిహారం ఈ విధంగా చెల్లించుకుంటున్నాను. నేను నీకేం చేయలేదు, ఈ యిల్లు గురించిన సందేహం నీ కుండవచ్చు. నా మాటవిను, ఈ యిల్లు అందరికీ ఏమో గాని, మనకు మాత్రం మంచిచేస్తుంది. నువ్వు చూస్తూ ఉండు" అని నమ్మకంతో చెప్పినపుడు నా మనస్సు పొంగిపోయింది. "నీకంటూ ఓ ఆధారం ఉండాలి భాగ్యం, నా కొడుకులో యిపుడిపుడే మార్పు వస్తోంది. యిది నిలకడగా నిలవాలి. వాడిని నమ్మడం కష్టం. నా తర్వాత నిన్ను నడివీధి పాలుచేసినా చేయగలడు. అందుకే ఈ ఏర్పాటు" అని అంటున్నపుడు, ఆవిడ కంటజారిన కన్నీరు నా మనసుని తాకింది. "అలాగే నాకో ప్రమాణం చేయాలి భాగ్యం, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ యింటిని అమ్మరాదు, నా తర్వాత, నీ తర్వాత కూడాను సరేనా" అని తన చేతిలో చేయివేయించుకుని మరీ ఏడ్చింది అత్తయ్య.

ఈ పెంకుటింట్లోకి వచ్చాక నిజంగా మంచి రోజులు వచ్చాయి. ఓ చిన్న ఉద్యోగంలో చేరారు ఆయన. మనసువిప్పి తనతోనూ, అత్తయ్యతోనూ మాట్లాడసాగారు. తను యిన్నాళ్ళు చేసిన తప్పులకి క్షమాపణ అడిగారు. కలయో,వైష్ణవమాయో అన్నట్లు అనుకోని విధంగా జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. రాతి మనిషిలోనూ ప్రేమాభిమానాలు ఉన్నాయే అని సంతోషపడ్డాను నేను. ఆశ్చర్యంగానూ అనిపించింది. ఆయనలో యింత ప్రేమదాగి ఉందా అని అనుకున్నాను. నాకు నెలతప్పిందని తెలియగానే, అత్తయ్యకి భూమి మీద కాలునిలవలేదు సుమా! ఒకటే సంబరం. నన్ను కూర్చోబెట్టి అన్నీ చేసియిచ్చేవారు. నోటికి రుచిగా వండిపెట్టేవారు. నిజంగా కన్న తల్లికూడా అంతలా చేసి ఉండదేమో. పురిటికి పుట్టింటికి పంపమని అడగటానికి అమ్మా-నాన్నా వచ్చారు. నిజం చెప్పొద్దు తనకు వెళ్లాలనిపించలేదు. అత్తయ్య నేనే చూసుకుంటాను. కావాలంటే సహాయానికి రమ్మని అమ్మతో చెప్పగానే, సంతోష పడిపోయాను. తనతోపాటు కష్టనష్టాల్ని అనుభవించిన ఆవిడని వదిలి వెళ్లడానికి మనసు ఒప్పలేదు.

బాబు పుట్టాడు. మనవడ్ని ముద్దులతో ముంచెత్తేసింది అత్తయ్య. చెప్పడానికి సిగ్గుగా ఉంది. బాబుకి రెండో ఏటనే చిన్నాడు పుట్టాడు. యిద్దరు మనవళ్ళని రెండు కళ్లలా చూసుకునేదావిడ. యిదర్నీ ఒక్క నిమిషం వదిలి పెట్టేదికాదు. పాపం, మానసికంగానూ, శారీరకంగానూ దెబ్బతిన్న ఆవిడ దేహం ఎన్నాళ్లు సహకరించగలదు. ఆరోగ్యం సన్నగిల్లింది. అప్పటికీ తనవల్ల అయిన పనులు చేసేది. తన పిల్లలతో పాటు ఆవిడని ఓ చంటి పిల్లలా చూసుకునేదాన్ని. ఆవిడ సహకారం, చేయూతే లేకపోతే నేనీ స్థితిలో ఉండేదాన్నికాదు, ఆవిడకి ఎంతచేసినా చాలదు. అని అనుకునేదాన్ని. బాధపడేదాన్ని. ఆవిడ మంచం పట్టాక పాపపుట్టింది. పాపకి తనపేరు "అలివేలు" అని పెట్టి అమ్మా అని పిలవమంది. మనవరాలంటే ప్రాణం. కాస్త ఏడ్చినా తట్టుకునేది కాదు. ఆయన పిల్లలతో సరదాగా గడిపేవారు. కాలగమనంలో పిల్లలు పెద్దవాళ్లయ్యారు. బాగా చదవసాగారు. యింటికోసం చేసిన అప్పు తీరిపోయింది. నేనూ, అత్తయ్య చేస్తున్న వ్యాపారం బాగానే పైకి వచ్చింది. పిల్లల చదువుకోసం కూడా ఈ యిల్లు ఎంతో సహకరించింది. పెద్దాడు ఇంటర్ చదువుతుండగా, అత్తయ్య ఆరోగ్యం బాగా దెబ్బతింది.

**(66వ పేజీ చూడండి)**



## పాయసం పద్యాలు

**మగువ!**

కన్నెగా నిట్టూర్పుల గానం
వధువుగా మధుకలశంలో స్నానం
గృహిణిగా పులకింతల అమృత పానం
చివరగా నెమరింతల స్వప్నం!

**మధువు!**

మనసును తేలించే లోగిలి!
మనిషిని లాలించే కౌగిలి!!

**శతమర్కటం!**

సంసారి బ్రతుకు
అనుభవైక వేద్యం
బ్రహ్మచారి మనసు
భామలకై నైవేద్యం!

**పౌరోహిత్యం!**

కౌగితం వరుళ్ళకీ
అక్షరాంగనలకీ
పొత్తు కుదురుస్తున్న
పురోహితుడు 'రచయిత'

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

# పెంకుటిల్లు

***(51వ పేజీ తరువాయి)***

"యింకనేనుండను భాగ్యం. నా కొడుకుమారాడు, నీకు, పిల్లలకి దగ్గరయ్యాడు. నేను మనవళ్లని, మనవరాల్ని చూడగలిగాను. నా వంశం నిలిపావు. అదిచాలు భాగ్యం. మరు జన్మంటూ ఉండే, నీకు కూతురిగా పుట్టాలని కోరుకుంటున్నాను భాగ్యం, తల్లిలా నన్ను ఆదరించావు. నాకోసం అన్నీ సహించావు. నీకునేను చాలా ఋణపడి ఉన్నాను భాగ్యం." అని అత్తయ్య ఏడ్చినపుడు "అత్తయ్యా మమ్మల్ని వదిలి వెళ్లవద్దు మీరు. మీ చేయూత లేకపోతే నా గతేం అయ్యేది. నేనిలా సంతోషంగా ఉండేదాన్నా" అని ఏడ్చాను. "భాగ్యం, ఈయిల్లు నా ప్రాణం, అది నీకిస్తున్నాను. నా మనవళ్లకి, మనవరాళ్లకి పెళ్లిళ్లు, పేరంటాలు, సీమంతాలు, బారసాలెలు అన్నీ యిక్కడే జరగాలి. వాడి గురించిన బాధ లేదునాకు. నిద్రమత్తులో కూడా ఈ యింటిని ఎవరి పేరుకు మార్చకు. నీ పేరు మీదే ఉండాలి. నీ ఒడిలో తల పెట్టుకుని నా ప్రాణం వదలాలి. యిలా దగ్గరకి వచ్చి కూర్చో భాగ్యం" అని ఆవిడ పిలచినపుడు, గుండె బ్రద్దలయ్యేలా ఏడ్చాను. దైవ నిర్ణయం ప్రకారమే అన్ని జరుగుతాయి, జరుగుతుంది కూడా. ఆవిడ పోయారు. సగం చచ్చిపోయాను నేను. ఆవిడ కర్మకాండల్ని మర్యాద మన్ననలతో ఈ పెంకుటింట్లోనే జరిపాము. ఆవిడ దైవంగా ఈ యింట్లో ఉండి మమ్మల్ని ఆశీర్వదిస్తున్నట్లు సంతోషపడేదాన్ని. పిల్లలు బాగా చదివారు. మంచి ఉద్యోగాల్లో చేరారు. పెళ్లిళ్లు అయిపోయాయి. పిల్లల చదువులకి ఖర్చుపెట్టింది. పిల్లలు సంపాదిరండం మొదలు పెట్టగానే తీర్చేసింది. కష్టసుఖాల్లో అత్తగారిలా ఈ యిల్లు కూడా తననాదుకుంది. అత్తగారి ఆశ ప్రకారం అన్ని వేడుకలు ఈ యింట్లో ఉన్నంతలో బాగానే జరిపించేసింది. ఈ మధ్య కాలంలో ఆయన ఆరోగ్యం దెబ్బతింది. లివర్ పాడైందని తెలిసింది. వైద్యపు ఖర్చులకి కూడా ఆ యిల్లు సహకరించింది. పిల్లలు సహాయం చేశారు. ఎప్పటిలా తన వ్యాపారం బాగానే ఉంది. పిల్లలు తనని తిట్టేవారు. "అమ్మా! ఈ వడియాలు, పిండివంటల బిజినెస్ మానెయ్యి మేములేమా" అనేవారు. మీరెన్ని చెప్పినా నానిర్ణయం మారదురా అని ఖచ్చితంగా వాళ్ళకి చెప్పేశాను. డబ్బునీళ్ళులా ఖర్చుపెట్టి వైద్యం చేసినా లాభం లేక పోయింది. ఆయన పోయారు. తలరాతల్ని ఎవరు మార్చిరాయలేం కదా!

ఉద్యోగరీత్యా పిల్లలంతా తలొకచోట ఉన్నారు. పాప మాత్రం సింగపూర్‌లో సెటిల్ అయ్యింది. సంవత్సరానికోసారి వచ్చి చూసి వెళ్లేది. జీవితం వడ్డించిన విత్తరిలా ఉన్నా అప్పుడప్పుడు అలనాటి జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉన్నాయి తనని. ఈ పెంకుటింట్లోనే తనకు మనశ్శాంతి, ఓదార్పు, అమ్మ ఒడిలాంటి ఈ పెంకుటింటిని విడిచిరానని చిన్న పిల్లలా ఏడ్చేదితను, పిల్లలు తనతో రమ్మంటే. ఈ యిల్లు అమ్మకూడదని, నా ప్రాణం యిక్కడే పోవాలని ఏడ్చేదాన్ని. ఆ తర్వాత పిల్లలు కూడా తనని బలవంత పెట్టలేదు. సెలవులకి పిల్లలతో వచ్చి వెళ్లేవారు అంతా. ఆ నెలరోజులు పెళ్లి యిల్లులా కళకళలాడేది. వాళ్లు వెళ్లి పోగానే ప్చ్! ఒంటరితనం, అందులోనే ఓ ఆనందమూ, తృప్తి ఉండేది తనకు. అత్తయ్యకు నా ఒడిలో, నాకు అత్తయ్య ఒడిలో, మా యిద్దరికీ ఈ పెంకుటింట్లో ఓదార్పు. నాలో నేనే నవ్వుకునేదాన్ని.

పిల్లల్ని పాలించే అధికారం తనకు లేదు. ఈ కాలంలో అనుబంధాలు, సరదాలు, డబ్బుతో ముడిపడి ఉన్నాయి. మా కాలంలో జీవితాలు, మనుషులు, మనసులతోను, ఆత్మీయతాను రాగాలతోను ముడిపడి ఉండేవి. వాటిముందు డబ్బుకు విలువ ఉండేది కాదు. ఈ రోజుల్లో డబ్బుతో మనుషుల్ని కొలుస్తున్నారు అంతా. నా చివరి ఊపిరి ఈ యింట్లోనే వదలాలి. ఆ తర్వాత ఈ యింటిని అమ్మినా, ఏంచేసినా వాళ్ల యిష్టం. యింతవరకు తన మాటకు మర్యాద యిచ్చి ఆదరిస్తున్నారు, అది చాలు అంత కంటే ఆశించడం అవివేకం, పేరాశ కూడా. కాలానుగుణంగా మారాలి. వీటి వల్లనే తరాల మధ్య అంతర్యం. ఈ యింట్లో ఒంటరిగా ఉన్నప్పుడు, గతాన్ని నెమరువేసుకుంటూ, తెలియని భవిష్యత్తుని తలచుకుంటూ, వర్తమానపు ఒడుదుడుకుల్ని ఎదుర్కొంటూ గడిపిన మధుర క్షణాలు జీవిత చరిత్రలో మరిచిపోలేని అనుభవాలు. ఆయన బుద్దులు ఎవరికీ రాలేదు. అది చాలు. అంతా అత్తయ్య ఆశీర్వాదం. కన్నకొడుకు కోసం కోడల్ని కడుపులో దాచుకుని కాపాడిన మాతృమూర్తి, ఆవిడ ఆశీస్సులు సదా తన పిల్లలకి నిండుగా లభించాలి.

మనసు మారుమూల ఓ చిన్న ఆశ. తన పిల్లల్లో ఎవరైనా ఈ యింటిని కొనుక్కుని... అది జరిగేపనా! అందరూ సిటీ జీవితానికి అలవాటు పడ్డవారు. ఈ చిన్న ఊళ్లో ఈ యింట్లో ఉండగలరా! పిల్లలు అపుడప్పుడు ఈ యింటికి చిన్న చిన్న మార్పులు చేసి రంగులు వేసి కొత్త అందాన్ని తెచ్చారు. తన పేరాశ గాని, పిల్లల్ని నిర్బంధించరాదు. ఈ యింటికెంత ఋణపడి ఉన్నానో అంతే, అత్తయ్యకిచ్చిన మాట ప్రకారం తను పోయేదాక ఈ యింటిని అమ్మ కూడదు. అమ్మలేదు అదే చాలు. అదే ఆశ. తన కోరిక నెరవేరగలదా! అంతా ఆ దేవుడి దయ... ఎవరినీ కష్టపెట్టకుండా వెళ్లిపోతే అది చాలు నాకు.

* * *

డైరీ చదివిన శ్రేయ కళ్లవెంట జలజలా నీళ్లురాలాయి. నిజంగా బామ్మ వ్రాసినట్లు ఈ యింటికి ప్రత్యేకత లేకపోతేదు. సెలవులకి ఈ యింటికీ వచ్చినపుడు బామ్మ చేతి పిండివంటలు, విందుభోజనాలు, యిప్పటికి తలుచుకుంటే నోరూరుతుంది. ఫైవ్‌స్టార్ హోటల్లో ఎన్ని రకాలు తిన్నా, యిందులోని రుచి, అందులో లేదు. ఎపుడెపుడు సెలవులిస్తారా! ఊరికి వెళ్దామా అని ఎదురుచూసే వాళ్లం. ఏ.సి.రూమ్‌లో ఉన్నా, వేసవిలో ఆరు బయట మంచాల మీద బామ్మ ఒడిలో పడుకుని సరదాగా కథలు వింటూ గడిపిన ఆ మధుర క్షణాలు మనసులోంచి చెరిగిపోలేదు. బామ్మచేతి గోరు ముద్దులు తింటూ, బామ్మని ఏడిపించిన రోజులు తలచుకుంటే ఆనందంతో కన్నీళ్లు రాక మానవు.

'బామ్మా, నీవు లేని లోటు ఎవరూ పూర్తిచేయలేరు బామ్మా. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అన్నట్లుగా, ఎవరేం మాట్లాడినా నోరెత్తక, మౌనంగా వింటూ, అనుసరించిపోయే నీ ముందు మేమెందుకూ పనికిరాము. నిజంగా నువ్వు గ్రేట్.

చదువు, సంసారం, వ్యాపారంతో మేము ఎప్పుడయినా సాధించమన్నా. ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో, నమ్మకాన్ని వదలించక, యిద్దరు ఆడవాళ్ళూ జీవితాన్ని ఎదుర్కొని, తాతయ్య లాంటి మనిషిని మార్చగలిగి, విజయాన్ని సాధించారు. మీరిద్దరూ నిజమైన శతాబ్ది మహిళలు. అత్తగారు కొనిచ్చిన పట్టుచీర, తాతయ్య మొదటి సారిగా కొనిచ్చిన పట్టుచీరని, యింత పదిలంగా దాచుకుని గౌరవిస్తున్న నిన్ను ఏమని చెప్పాలి. నీకు చాలా చేయాలి బామ్మా మేము' అనుకుంది. ఈ సంవత్సరంలో తను ఎమ్.డి పూర్తిచేసింది. నాన్న పై చదువులకి పంపాలని ఏర్పాట్లు చేస్తున్నారు. తన చదువుకి బామ్మా ఆర్థికంగా కొంత సహకరించింది. ఈ యింటిని వదిలేసి వెళ్ళాలని అందరూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఏం చేయాలో తోచలేదు. శ్రేయికి డైరీ మూసేసి, అలాగే వెనక్కి వాలి ఆలోచించసాగింది.

✳ ✳ ✳

ఓ మంచిరోజున పెంకుటింటి వాకిట వేలాడదీయబడిన "భాగ్య హోమ్ నీడ్స్" బోర్డుకి బదులు "భాగ్య హెల్త్ సెంటర్" అనే బోర్డు వేలాడ దీయబడింది. శ్రేయ మనసిపుడు తేలికయ్యింది. 'బామ్మా! నీ ఆత్మశాంతించిందా, నీదీవెనలు మాకెపుడూ ఉండాలి బామ్మా, నన్ను ఆశీర్వదించు బామ్మ' మనసార వేడుకుంటూ, బామ్మ ఫోటోకి దణ్ణం పెట్టింది డాక్టర్ శ్రేయ.

❋


**అతి తెలివి**

"ఈమధ్య మిడియా స్టయిలు మారిపోయింది. ఎవరయినా హీరోయిను డైరెక్టరుతో కలిసిమెలిసి తిరుగుతుందంటే లింకు పెట్టేస్తున్నారు. ఒ.కె. ఒప్పుకుంటాను. నాకు సంజయ్ మంజ్రేకర్‌కి కనెక్షనుంది అంటున్నారు. వాదించడం దేనికి? ఒప్పుకుంటాను. నో కామెంట్ అంటాను. ఇంకెంత మందితో లింకులు పెడతారో చూస్తాను" అంటోంది తెలివిగా శిల్పాశెట్టి.

(తెలివితేటలంటే ఇలాగే వుండాలి)



# ప్రేమా...పెళ్ళీ అన్నీ ట్రాష్!



ఫిల్మాలయా స్టూడియోస్‌లో జాకీషరాఫ్‌తో షూటింగ్ జరుగుతోంది. సీరియస్‌గా సీను. భోరున ఏడ్చింది. సీను రక్తి కట్టించింది. డైరెక్టరు కట్ చెప్పాడు. అంతే గలగలా నవ్వేసి మళ్ళీ మమూలు పొజిషన్‌కి వచ్చేసింది రవీనా.

✳ సునీల్, గోవిందా, జాకీ, సంజయ్‌లు నాకు మంచి ఫ్రెండ్స్, వాళ్ళతో నటిస్తుంటే... అసలు నటించినట్టే వుండదు.

✳ కరీనా, అమీషాలు చాలా ముందుకు పోతున్నాం అనుకుంటున్నారు. ముందుకు పోతున్నారో, వెనక్కి పోతున్నారో కాలమే నిర్ణయించాలి.

✳ నాకు సినిమాలు లేవని బాధపడ్డంలేదు. మూడు పాటలూ, నాలుగు సీన్లూ వున్న సినిమాలు చేయాలనుకుంటే లక్షా తొంభై సినిమాలు చేసేదాన్ని ఆ రోజులు పోయాయి.

✳ నాకు సమవుజ్జీ కరిష్మాయే, ఇద్దరం సినిమాలు చేయడంలో చాలా జాగ్రత్త వహించాం. మేం అన్ని తరహాసినిమాలు చేశాం. మా మీద ఇమేజ్ ముద్ర పడలేదు.

✳ నేను పది సంవత్సరాల్నుంచి ఈ ఫీల్డులో వుంటున్నాను. సినిమా చేసినంతవరకే దాని గురించి ఆలోచిస్తాను. సినిమా ఫినిష్ అయితే దాని మాట మర్చిపోతాను.

✳ నేను పత్రికల్లో వచ్చిన కాంట్రవర్సీల్ని చూసి ఖంగుతిన్నాను. మిడియావాళ్ళు రాసే మేటర్ ఒకటే! ఆర్టిస్ట్‌లే మారుతుంటారు. ఆమాత్రం దానికి ఎందుకు భయపడాలి?

✳ నాకు క్లబ్‌లకీ, పార్టీలకీ వెళ్ళడం ఇష్టం వుండదు. ఎప్పుడూ నా కుటుంబం నా చుట్టూ వుండాలని కోరుకుంటాను. నాగురించి తప్పుడు రాతలు రాస్తే వాళ్ళ ఖర్మ!

✳ పెళ్ళిమీద సదభిప్రాయం లేదు. బహుశా నాకు పెళ్ళవుతుందనుకోను. అయితే గియితే నేను ఇండియాలోనే వుంటాను.

✳ నాలో వున్న టాలెంట్స్ అన్నీ టబులో కనిపిస్తున్నాయి. 'టబూ' నన్ను రిప్లేస్ చేయగలదు.

✳ మేం గొడ్డుల్లా కష్టపడి సంపాదిస్తాం. సంపాదించిన దాంట్లో నగం గవర్నమెంటుకి పోతుంది. మిగతా నగం మాఫియా ముఠాకి పోతుంది. నటి మిగుల్చుకొనేది నవరసాల్లో నీరసమే! అంటోంది రవీనా. నిజంమరి!

**-సాయిరాం**

